క్లుప్తంగా

పల్లెప్రకృతి వనం దగ్ధం



దగ్ధమైన పల్లె ప్రకృతి వనం

మద్దిరాల : గుర్తు తెలియని వ్యక్తులు పల్లె ప్రకృతి వనానికి నిప్పుపెట్టిన సంఘటన గుమ్మడవెల్లి గ్రామంలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుమ్మడవెల్లి గ్రామంలోని పల్లెప్రకృతి వనానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో వనం మొత్తం పూర్తిగా దగ్ధమైంది. అది గమనించిన స్థానికులు నిప్పులను ఆర్పే ప్రయత్నం చేశారు. కానీ ఎలాంటి ఫలితం లేదు. పల్లెప్రకృతి వనానికి నిప్పుపెట్టిన వ్యక్తులను గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరారు.

విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న ఎంపీటీసీ

తుంగతుర్తి : ఖమ్మం జిల్లాలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మండల కేంద్రంలోని మేరీమదర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను గురువారం ఎంపీటీసీ చెరుకు సృజనపరమేష్ శాలువాలతో సన్మానించి, అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోపగాని రమేష్, ముత్యాల వెంకన్న, బొంకూరి మధు, మద్దెల మహేష్, సాయికిరణ్, సాయిరాం, సాయికుమార్, సురేష్, నాగరాజు, మధు, శివ, సతీష్ పాల్గొన్నారు.

టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా రమేష్



హైదరాబాద్‌లో ఆకారపు రమేష్‌కు నియామకపత్రం అందజేస్తున్న జ్ఞానేశ్వర్

తుంగతుర్తి : తెలుగుదేశం పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా తుంగతుర్తి మండలం బండరామారం గ్రామానికి చెందిన ఆకారపు రమేష్‌ను గురువారం నియమించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ నియామకపత్రాన్ని అందజేశారు.

దాతలు సహకరించాలి



గోడ గడియారాన్ని బహూకరిస్తున్న దాతలు

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పటాన్‌చెరువు నారాయణ విద్యాసంస్థల బ్రాంచ్ ఏఓ, కొమ్మాల వాసి మందడి సోమిరెడ్డి అన్నారు. గురువారం పాఠశాలకు గోడగడియారం, ఇతర సామగ్రిని బహూకరించారు. కార్యక్రమంలో హెచ్ఎం బాలునాయక్, ఉపాధ్యాయులు గోవర్ధన్‌రెడ్డి, భాస్కర్, పూలన్, సూర్య, శ్రీనివాసులు, సుధాకర్‌రెడ్డి, మంగమ్మ, సైదులు, శ్రీనివాస్, గ్రామస్తులు కుదురుపాక ఉదయ్, బొరోజు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుడికి పరామర్శ



పరామర్శిస్తున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

పెన్‌పహాడ్ : మండల కేంద్రానికి చెందిన బీజేపీ మండల ఉపాధ్యక్షుడు రాపర్తి వెంకన్నగౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో గురువారం ఆయనను బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోకల రాములు, కిషన్, చెన్ను రమణారెడ్డి, సామ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీ నిందితులను అరెస్ట్ చేయాలి

మునగాల : రాష్ట్రంలో టీఎస్‌పీఎస్సీ పరీక్ష పేపర్ లీకైన ఘటనలో నిందితులను అరెస్ట్ చేయాలని సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి కాసర్ల రాజేష్ గురువారం కోరారు. ఏఈ, లైన్‌మెన్ పరీక్షలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఏఈ పరీక్షలు తిరిగి జరపాలని కోరారు.

అకాల వర్షాలతో రైతుల్లో గుబులు

- మిర్చి, వరి, కూరగాయల పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం
- కురుస్తున్న తేలికపాటి వర్షం

పెన్‌పహాడ్ : గత రెండు రోజులుగా ఆకాశంలో కమ్ముకుంటున్న మబ్బులతో పాటు అకాల వర్షాలు రైతులను కలవరపాటుకు గురిచేస్తున్నాయి. గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఈదురు గాలులతో కురిసిన తేలికపాటి వర్షాలు వచ్చాయి. దీంతో సాగు చేసిన పంటలకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా వరి, మిర్చి, పుచ్చకాయలు, కూరగాయల పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. మండలంలో వరి పంటలు పొట్టదశలో ఉండటం వల్ల వర్షాలతో పాటు వడగండ్ల వర్షం పడినట్లయితే దిగుబడిపై తీవ్ర ప్రభావం ఉంటుంది. తెగుళ్ల బారిన పడి దిగుబడిని కోల్పోయిన మిర్చి రైతులకు ఎంతో కొంత చేతికొచ్చిన పంట కూడా వర్షాలకు తడిసింది. కూరగాయలు సాగు చేస్తున్న రైతులకు ఈదురు గాలులు, అకాల వర్షం నష్టం కలిగిస్తుంది.



గాజులమల్కాపురంలో సాగు చేసిన మిర్చి పంట

పొట్టదశలో వరి, కల్లాల్లో మిర్చి..

యాసంగి సీజన్‌లో మండల వ్యాప్తంగా 29,339 ఎకరాల్లో వరి పంట సాగు చేస్తున్నారు. మిర్చి పంట 150 ఎకరాల్లో సాగు చేశారు. ప్రస్తుతం వరి పంట పొట్ట దశకు చేరుకుంది. ఇప్పుడు వర్షాలు పడటంతో దిగుబడిపై ప్రభావం పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మిర్చి పంట కూడా ఇప్పుడిప్పుడే కోతకు వస్తోంది. పండిన కాయలను రైతులు కూలీలతో కోయించి ఆరబెడుతున్నారు. అకాల వర్షాలు కురుస్తుండటంతో రైతులు ముందు జాగ్రత్తగా టార్పాలిన్లు అద్దెకు తెచ్చుకుంటున్నారు. గతేడాది వర్షాకాలం కురిసన భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయిన విషయం తెలిసిందే. యాసంగి పంటలు చేతికొస్తున్న సమయంలో అకాల వర్షాలు మళ్లీ నష్టాలు చేకూరుస్తున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.

మిర్చి తెంపిస్తున్నాం

మూడు ఎకరాల్లో మిర్చి సాగు చేశాను. రెండు రోజులుగా మబ్బులు ఉండటంతో పాటు గురువారం కురిసిన అకాల వర్షంతో మిర్చి పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. మిర్చి రంగు మారితే గిట్టుబాటు ధర రాదు.

– బండి వెంకట్‌రెడ్డి, రైతు, గాజులమల్కాపురం



జాగ్రత్తలు తీసుకోవాలి

మండలంలో అకాల వర్షం కారణంగా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి. మిర్చి పంట తడవకుండా టార్పాలిన్లు కప్పుకోవాలి. వరి పంట నేలవాలినట్లయితే రైతులు పంటను జడలు కట్టుకోవాలి.

– బి. కృష్ణసందీప్, మండల వ్యవసాయ అధికారి



స్థలం కేటాయించాలని మంత్రికి వినతి



సూర్యాపేట : మంత్రి జగదీశ్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న మేక వెంకన్న, తదితరులు

సూర్యాపేట : సూర్యాపేట జిల్లా కేంద్రంలో మాల సంక్షేమ భవనం కోసం స్థలాన్ని కేటాయించాలని కోరుతూ మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మేక వెంకన్న ఆధ్వర్యంలో గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మాలలకు ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగాల్లో సముచిత అవకాశం కల్పించాలన్నారు. దళితబంధులో అన్ని కులాలకు జనాభా ప్రకారం అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఎర్రమళ్ల రాములు, బొల్లెద్దు దశరథ, శ్రీను, నామా నాగయ్య, కొచ్చర్ల వేణు, వీర్లాల వేణు, గాజుల రాంబాయమ్మ, ఏడిండ్ల అశోక్, అశోక్, వెంకటరత్నం, మల్లయ్య, సైదులు, వల్లమళ్ల ప్రకాష్, దాసు, కల్లేపల్లి దశరథ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి ఆహ్వానపత్రం అందజేత

భానుపురి : జిల్లాకేంద్రంలోని శ్రీవేదాంత భజన మందిరంలో ఈ నెల 22 నుంచి నిర్వహించే శ్రీసీతారామ కల్యాణ సహిత వసంత నవరాత్రోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ స్థానిక క్యాంపు కార్యాలయంలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి దేవాలయ కమిటీ సభ్యులు, అర్చకులు గురువారం ఆహ్వానపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ నెల 22న ఉగాది సందర్భంగా సాయంత్రం పంచాంగ శ్రవణంతోపాటు 30న మందిర ప్రాంగణంలో శ్రీసీతారామచంద్ర స్వామివారి కల్యాణం అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 25న విద్యార్థులకు నిర్వహించే క్విజ్‌పోటీల కరపత్రం, పుస్తకాలను దేవాలయంలో కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఉప్పల ఆనంద్, శ్రీవేదాంత భజన మందిరం అధ్యక్షుడు రాచర్ల వెంకటేశ్వరరావు, కోశాధికారి సోమా అశోక్, ప్రధాన అర్చకులు దరూరి సింగరాచార్యులు, నాగవెల్లి ప్రభాకర్, కొత్తూరు రాజు, వరగాని వెంకటేశ్వర్లు, కక్కిరేణి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పొన్నమ్మ మృతికి పలువురి సంతాపం

పెన్‌పహాడ్ : మండల కేంద్రానికి చెందిన టీపీసీసీ కార్యదర్శి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు, రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యుడు తూముల ఇంద్రసేనారావుల మాతృమూర్తి తూముల పొన్నమ్మ (95) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందింది. దీంతో పొన్నమ్మ భౌతికకాయాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, టీపీసీసీ కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్, జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్, మొరిశెట్టి శ్రీనివాస్‌లు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, మామిడి అంజయ్య, మాజీ జెడ్పీటీసీ పిన్నెని కోటేశ్వర్‌రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



భానుపురి : మంత్రికి ఆహ్వానపత్రం అందిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులు



పెన్‌పహాడ్ : పొన్నమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం



మాట్లాడుతున్న పటేల్ రమేష్ రెడ్డి

చివ్వెంల : సూర్యాపేట నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించే వరకూ రాజీలేని పోరాటం చేస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గుంపుల, జి.తిర్మలగిరి గ్రామాల్లో నిర్వహించిన హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. దళితులకు మూడెకరాలు, దళితబంధు, నిరుద్యోగులకు ఉద్యోగ భృతి, డబుల్ బెడ్రూం ఇళ్లు ఎక్కడ అని ప్రశ్నించారు. పేదలకు కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నామా ప్రవీణ్, గోదాల రంగారెడ్డి, ఎల్క నర్సిరెడ్డి, గోదాల రంగారెడ్డి, షఫీ ఉల్లా, వెలుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

నాగారం : వాతావరణ మార్పులతో వర్షాలు, గాలిదుమ్ము వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఏఈఈ మహేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వాతావరణ మార్పుల కారణంగా ఈ నెల రోజుల పాటు గాలిదుమారంతో కూడిన వర్షాలు, పిడుగులు పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు చెట్లకింద, విద్యుత్ స్తంభాల వద్ద, విద్యుత్ వైర్ల దగ్గర ఉండొద్దన్నారు.

అన్నదానం, పూజలు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగా షిరిడీ సాయి బాబా మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలు మొరిశెట్టి కృష్ణమూర్తి, వెలిశాలలోని శ్రీసాయి స్కూల్ యాజమాన్యం, అర్వపల్లికి చెందిన తండు కేశవ్–పుష్ప, తండు శివ–రేణుక దంపతులు 200మందికి అన్నదానం చేశారు. ప్రతి గురువారం అన్నదానం జరుగుతుందని అర్చకుడు ఖండవిల్లి సాయిరాం తెలిపారు.

కంటి వెలుగు శిబిరాల ప్రారంభం



తిరుమలగిరి : నందాపురంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్ రేణుక



తుంగతుర్తి : దేవునిగుట్టతండాలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న గుడిపాటి సైదులు

తిరుమలగిరి : అర్హులైన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు కౌన్సిలర్ కన్నెబోయిన రేణుక లక్ష్మయ్య కోరారు. గురువారం వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని మల్లెల వందన, సీహెచ్ఓ బిచ్చు నాయక్, క్యాంపు డాక్టర్ వాసవి, సంధ్యారాణి, పూర్ణ, శేఖర్, వార్డు ఆఫీసర్ సోమయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. గురువారం మండల పరిధిలోని దేవునిగుట్టతండాలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగు శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు, మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు ఈరోజీ, డాక్టర్‌లు నాగునాయక్, ఉదయ్‌ప్రణవీ, నబిపాష, వైద్యసిబ్బంది సైదమ్మ, సూరి, సోమన్న, యాదగిరి, రూప, గ్రామస్తులు భాస్కర్, దేశ, సుమన్, ఉపేందర్, వార్డు సభ్యులు, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కోట మైసమ్మ పండుగ

చివ్వెంల : మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామంలో శ్రీ కోట మైసమ్మ తల్లి పండుగను గురువారం గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి దున్నపోతు, యాటపోతులను బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామంలో బలిహరణ కార్యక్రమం నిర్వహించి గ్రామం మీదుగా వచ్చే ఇతర గ్రామాల వాహనాల రాకపోకలను అరగంట సేపు ఆపివేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, సర్పంచ్ కలకొండ కరుణ శ్యాంసన్, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ దస్తగిరి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పబ్బు సైదులు గౌడ్, గోగుల రాములమ్మ, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం



లక్ష్మణ్‌నాయక్‌తండాలో సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ మన్నె రేణుక

అర్వపల్లి : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. మండల పరిధిలోని సూర్యానాయక్‌తండా ఆవాసం లక్ష్మణ్‌నాయక్‌తండాలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులను గురువారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. మారుమూల గ్రామాలు, తండాలను సైతం సీసీరోడ్లుగా మారుస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, సర్పంచ్ లునావత్ స్వాతిరవీందర్‌నాయక్, ఉపసర్పంచ్ ఎల్. సుజాతసంజీవ్‌నాయక్, వార్డు సభ్యులు బి. సుజాత, సోములునాయక్, డి. భిక్షం, ఎల్. బిక్కునాయక్, అచ్చమ్మ, గిరిజనులు కృష్ణ, సంజీవ, నర్సింహ, హనుమ, సోనియా, సుమన్, లింగా, కిష్టు తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్యయాత్ర పోస్టర్ల ఆవిష్కరణ

పెన్‌పహాడ్ : బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించాలని సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు. గురువారం భక్తాళాపురం, దూపహాడ్, చీదెళ్ల, ధర్మాపురం గ్రామాల్లో ఈ నెల 17 నుంచి 29వరకు నిర్వహించే జన చైతన్య యాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీపీఎం అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే జన చైతన్య యాత్రల్లో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు, మేధావులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుంజా వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు నెమ్మాది అడివయ్య, గోపిరెడ్డి, పీరయ్య, గోపాల్దాసు సుజాత, సైదులు, సుమీల, ఉదయశ్రీ, పద్మ, సతీష్, మురళీ, ఉదయ్, ముత్తయ్య, బాబు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

19న మల్లు స్వరాజ్యం వర్ధంతి సభ

తుంగతుర్తి : ఈ నెల 19న రాయినిగూడెంలో జరిగే తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మాజీ శాసన సభ్యురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని వీఎన్‌భవన్‌లో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో 13 ఏళ్ల వయస్సులోనే తుపాకి పట్టి, తన సోదరుడైన భీంరెడ్డి నర్సింహారెడ్డితో ఈ ప్రాంత ప్రజల విముక్తి కోసం పోరాటం చేశారని కొనియాడారు. ఆమె చేసిన పోరాటాలను స్మరిస్తూ ఏర్పాటు చేసే ప్రథమ వర్ధంతి సభకు సీపీఎం కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు వై.విష్ణుమూర్తి, దేవరాజు, ఓరుగంటి అంతయ్య, రాయుళ్ల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బుర్ర శ్రీనివాస్

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

అర్వపల్లి : ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రవేశ పెడుతున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు గురువారం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో కళాప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. కంటి వెలుగుతోపాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలను వినియోగించుకోవాలని వివరించారు. కార్యక్రమంలో జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు, కళాకారులు వెన్నెల నాగరాజు, ఉదయ్, శ్రీకాంత్, రాము, ఉపేందర్, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష పాల్గొన్నారు.

మన ఊరు- మన బడి పనుల పరిశీలన

నడిగూడెం : మండల పరిధిలోని సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు– మన బడిలో భాగంగా జరుగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులతో పాటు ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పనులను గురువారం మండల విద్యాధికారి ఎండీ.సలీం షరీఫ్ పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి, ఉపాధ్యాయులు ఉన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి



సూర్యాపేటలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న క్లబ్‌ల సభ్యులు

భానుపురి : పొట్టి శ్రీరాములు జయంతిని స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవీ యూత్ క్లబ్, వాసవీ కపుల్స్ క్లబ్, ఎస్ఆర్ఐ క్లబ్, వనితా క్లబ్, సీనియర్ సిటిజన్ క్లబ్‌ల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఆయా క్లబ్‌ల సభ్యులు నివాళులర్పించారు. కార్యక్రమంలో యామా సంతోష్, మణికంఠ, శ్యామ్‌సుందర్, సంతోష్ కుమార్, నాగరాజు, అనిత, సత్యనారాయణ, లక్ష్మయ్య, సత్యనారాయణ, శ్రీధర్, సోమయ్య, తల్లాడ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వాలని రాస్తారోకో



అర్వపల్లి : రాస్తారోకో చేస్తున్న రైతులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం శివారులోని మూసీనది నుంచి ఇసుక రవాణాకు స్థానిక ట్రాక్టర్లకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జాజిరెడ్డిగూడెం గ్రామ కూలీలు గురువారం వంతెనపై రాస్తారోకో చేశారు. మూసీనదిలో జాజిరెడ్డిగూడెం, వంగమర్తి తదితర గ్రామాల్లో టీఎస్ఎండీసీ ఆధ్వర్యంలో ఇసుక క్వారీలకు అనుమతినిస్తూ లారీల ద్వారా ఇసుకను తరలిస్తున్నారని, కానీ ట్రాక్టర్లను ఎందుకు అనుమతించడంలేదని ప్రశ్నించారు. ఇసుక ట్రాక్టర్లను అనుమతిస్తే తమకు ఉపాధి దొరుకుతుందని చెప్పారు. అయితే విషయం తెలిసిన ఎస్ఐ అంజిరెడ్డి అక్కడికి చేరుకొని మూసీనదిలో గంగదేవమ్మ ఆలయం సమీపం నుంచి మాత్రమే ట్రాక్టర్లకు ఇసుక రవాణకు అనుమతి ఇస్తామని స్పష్టం చేశారు. తహసీల్దార్ అనుమతి ఉన్న ట్రాక్టర్లు గంగదేవమ్మ ఆలయం సమీపం నుంచి ఇసుక తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కూలీలు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

అర్వపల్లి : ఆయిల్‌పామ్ తోటల సాగులో సరైన యాజమాన్య పద్ధతులతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని పతాంజలి ఆయిల్‌పామ్ కంపెనీ క్షేత్ర సహాయకుడు రంగు ముత్యంరాజు అన్నారు. తిమ్మాపురం గ్రామంలో సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలను గురువారం సందర్శించి రైతులు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. చెట్లకు పాదులు చేసే విధానం, పురుగు మందులు, ఎరువులు వాడే విధానంపై వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు కొండాపురం సైదులు, కందుల కోటి, వజ్జె రవి, సంపత్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ముత్యంరాజు

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

చిలుకూరు : చిలుకూరులో బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని గురువారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చి కార్యాలయానికి వచ్చినా తక్షణమే పరిష్కారం చేయాలన్నారు. ఈ సందర్భంగా చిలుకూరు అభయాంజనేయస్వామి ఆలయం నుంచి పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా అభయాంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కొండా సైదయ్య, నలబోలు శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ భట్టు శివాజీనాయక్, సొసైటీ చైర్మన్లు అలసకాని జనార్దన్, బాషం సైదులు, వైస్ చైర్మన్ అక్కినపల్లి జానకిరామాచారి, తాళ్లూరి శ్రీను, డీఎల్‌డీఏ డైరెక్టర్ కస్తూరి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాలికలపై వివక్ష వీడాలి



మాట్లాడుతున్న చిప్పలపెల్లి రవి

నూతనకల్ : సమాజంలో బాలికలపై ఉన్న వివక్షను విడనాడి వారి అభివృద్ధికి బాసటగా నిలవాలని ఎంవీ ఫౌండేషన్ మండల బాధ్యుడు చిప్పలపెల్లి రవి కోరారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎంవీ ఫౌండేషన్, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం కిషోర బాలికలకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు బాలురతో పాటు బాలికలకు అవకాశాలు కల్పించి విద్యాబుద్ధులు నేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రహీమా, నాగలక్ష్మి, శ్రీదేవి, బొడ్డుపల్లి జయశ్రీ, ఉదయశ్రీ, స్రవంతి, అమృతా, షేక్ సుభాన, సంకీర్తన పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల తనిఖీ

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలను జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ రాజయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదేవిధంగా ఎంపీడీఓ యం.యర్రయ్య పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

ముదిరాజ్ కులస్తులు ఐక్యంగా ఉండాలి

కోదాదరూరల్ : ముదిరాజ్ కులస్తులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు భాషబోయిన భాస్కర్‌రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని దొరకుంటలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ కులస్తుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో చైతన్యం కావాలని, అప్పుడే తమకు గుర్తింపు వస్తుందన్నారు. విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో రాణించాలన్నారు. రాజకీయంగా తమకు ప్రాధాన్యం ఇచ్చిన పార్టీలకే మద్దతు ఇద్దామన్నారు. కోదాడ పట్టణంలో ముదిరాజ్ భవనం ఏర్పాటు చేసుకునేందుకు కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో భయ్య గోవిందు, టి.రామయ్య, ముసి శ్రీనివాసరావు, సారగండ్ల సత్తయ్య, తమ్మనబోయిన వీరబాబు, అల్లి వీరబాబు, నాయిని మల్లయ్య, మట్టయ్య, పూర్ణచందర్‌రావు తదితరులు ఉన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులుగా..

మద్దిరాల : మండల పరిధిలోని చిన్ననెమిల ఆవాసం గుట్టకాడ తండా ప్రభుత్వ పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల, ప్రజాప్రతినిధుల, అధికారుల వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు రాములు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు స్పందన, ఎస్ఎంసీ చైర్మన్ సైదులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గుట్టకాడి తండాలోని ప్రభుత్వ పాఠశాలలో స్వపరిపాలన వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

పేదలకు అండగా ఉంటాం

కోదాదరూరల్ : నూర్‌భాషా కులస్తుల పేదింటి ఆడబిడ్డలకు అండగా ఉంటామని నూర్‌భాషా రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్.మీరా అన్నారు. గురువారం మండల పరిధిలోని కాపుగల్లులో ఆ కులానికి చెందిన షేక్.నసీమా వివాహం సందర్భంగా రూ.10వేల విలువైన సామగ్రిని అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో పీర్‌సాహెబ్, దాదావలి, సైదా, అబ్దుల్‌రహీం, అలీ, జానీ తదితరులు ఉన్నారు.